రిపోర్టర్లు కావలెను
ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.
సెల్ :8333818121.9908333465
మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు

RNI.No.TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను
సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబుబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా
స్టాఫ్ రిపోర్టర్లు మండల
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 42 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శనివారం 13 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00



## ఉపరాష్ట్రపతిగా
# రాధాకృష్ణన్ ప్రమాణం



**న్యూఢిల్లీ, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 :** భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి

### - రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము
### - హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు

ద్రౌపదీ ముర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

2లో



## బాంబే హైకోర్టుకు సైతం
# బాంబు బెదిరింపులు
### - పరుగులు తీసిన సిబ్బంది

ముంబై (మహారాష్ట్ర), సెప్టెంబర్ 12: ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపుల అనంతరం ఇవాళ (శుక్రవారం) బాంబే హైకోర్టుకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో, న్యాయవాదులు, ఇతర కోర్టు సిబ్బందిని కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయమని అధికారులు కోరారు. దీనిపై దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. బాంబే హైకోర్టు న్యాయవాది మంగళ వాఘే మాట్లాడుతూ.. 'ఈరోజు బాంబే హైకోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో కోర్టును ఖాళీ చేశారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు' అని

2లో

# రైతు సమస్యలు ప్రస్తావిస్తే కేసులా
### - మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్12:** రైతుల యూరియా కష్టాలను చూపిస్తే మీడియాపై కేసులు పెడతారా..? అణిచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టులను భయపెడుతారా..? అని కాంగ్రెస్ సర్కార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన

2లో



## దక్షిణ భారత కుంభమేళాగా
# గోదావరి పుష్కరాలు
### - గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు
### - తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు
### - పుష్కరాలపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 :** గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు- చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,

2లో

## రాష్ట్రపతి భవన్‌లో
# జగదీప్ ధన్‌ఖడ్
### - రాజీనామా తరువాత తొలిసారి దర్శనం
### - వెంకయ్యనాయుడుతో కులాసా కబుర్లు



**న్యూఢిల్లీ, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్12 :** మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎట్టకేలకు దర్శనమిచ్చారు. ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. రాజీనామా అనంతరం ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించడం ఇదే తొలిసారి. ప్రొటోకాల్ ప్రకారం.. ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా

2లో

## సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం
# అవినీతి రాజ్యం నడిపిస్తోంది
### - అవినీతిని అడ్డుకోకపోతే సింగరేణి భవన్‌ను హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ముట్టడిస్తాం...
### - రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోంది... కవిత




**హైదరాబాద్(ఆకాంక్ష) :** మాజీ ఎమ్మెల్సీ కవిత మరోసారి రాజకీయపరంగా హార్ట్ టాపిక్ గా అందించారు. హెచ్ఎంఎస్ కార్మిక సంఘం నాయకులతో హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కవిత సింగరేణి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకు పడడంతో పాటు సిబిఐ ఎంక్వయిరీకి సిద్ధమ అంటూ ప్రశ్నించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్, సింగరేణి జాగృతి సంయుక్త కేంద్ర కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవాధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవితను ఈ సందర్భంగా హెచ్ఎంఎస్, సింగరేణి జాగృతి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మాట్లాడిన కల్వకుంట్ల కవిత, సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి రాజ్యం నడిపిస్తోందని తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రతి కాంట్రాక్ట్‌లో 25 శాతం అవినీతి జరుగుతోందని, అందులో 10 శాతం కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోందని ఆరోపించారు. అవినీతిని అడ్డుకోకపోతే సింగరేణి భవన్‌ను హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే సీబీఐ, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం

2లో

# బిజెపి మైనార్టీ జిల్లా నాయకుడ్ని పరామర్శించిన

## - బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు





వరంగల్ జిల్లా సంగెం మండలం సెప్టెంబర్ 12(ఆకాంక్ష న్యూస్): సంగెం మండల మాజీ జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఎండి రహమతుల్లా తండ్రి ఇటీవల మరణించగా నేడు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడెం మండలము రహమతుల్లా స్వగ్రామం ఎద్దులపల్లి లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయసిన బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి మాజీ మండల్ అధ్యక్షులు బట్టి కుమారస్వామి సీనియర్ నాయకులు బెజ్జంకి శేషాద్రి మండల్ కార్యదర్శి దాసరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.





# శ్రీభద్రకాళి దేవస్థానాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

వరంగల్ భద్రకాళి దేవాలయం/ సెప్టెంబర్ 12(ఆకాంక్ష న్యూస్): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం దసరా శరన్నవరాత్ర మహోత్సవముల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీమతి దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ మరియు దేవాలయ ధర్మకర్తలు శ్రీ తొనుపునూరి వీరన్న, శ్రీ గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీ ఓరుగంటి పూర్ణచందర్. శ్రీ బింగి సతీష్ తదితరులున్నారు. అనంతరం దేవాలయ ధర్మకర్తగా శ్రీ కటకం రాములు గారితో దేవాలయ కార్యాలయంలో సహాయ కమీషనర్ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీ కె. కుమారస్వామి గారు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీ తొనుపునూరి వీరన్న, శ్రీ గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీ ఓరుగంటి పూర్ణచందర్, శ్రీ బింగి నతీష్, శ్రీమతి వెూతుకూరి మయూరిరామేశ్వర్రావు, శ్రీ జారతి వెంకటేశ్వర్లు, శ్రీ పాలడుగుల ఆంజనేయులు, ప్రధానార్ధకులు శ్రీ భద్రకాళి శేషు, పర్యవేక్షకులు శ్రీ జి. కాంతికుమార్, సిబ్బంది మరియు భక్తులు అనేకమంది పాల్గొన్నారు.

**రామల సునీత**

కార్యనిర్వహణాధికారి/సహాయ కమీషనర్, శ్రీ భద్రకాళి దేవస్థానం, వరంగల్

# దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి

దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు.

జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. అలాగే, మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లోపుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. ఇక, పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

# రైతు సమస్యలు ప్రస్తావిస్తే కేసులా

ఖమ్మం రిపోర్టర్ సాంబశివరావుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని మండిపడ్డారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం. గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం శోచనీయం. శాంతిభద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం. జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొ న్నారు.

# వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

# సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి రాజ్యం నడిపిస్తోంది




ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోందని ధీమా వ్యక్తం చేసిన కవిత, కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. టీబీజీకేఎస్ నాయకులు గతంలో అవినీతి చేసి కార్మికుల నమ్మకాన్ని కోల్పోయారని, ఇప్పుడు కార్మికుల కోసం పనిచేసే నాయకత్వమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు.సింగరేణిలో వారసత్వ నియామకాలను తగ్గించేందుకు కొత్త కొర్రీలు పెట్టడం అన్యాయం అని, పదో తరగతి అర్హత లేకుండా కూడా వారసత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 470 అప్లికేషన్లు రద్దు చేయడం దారుణమని పేర్కొన్నారు. సింగరేణి ప్రాంత ప్రజలకు దక్కాల్సిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం దారి మళ్లిస్తోందని, లాభాల్లో ఉన్న సంస్థకు 42 వేల కోట్ల బకాయిలు వేసి నష్టాల్లోకి నెట్టేస్తోందని కవిత ఆరోపించారు.కార్మికుల రిటైర్మెంట్ వయోపరిమితి పెంపు, మెడికల్ బోర్డు ఏర్పాటు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనాలు, మహిళా కార్మికుల సంక్షేమం వంటి అంశాలపై కవిత స్పష్టమైన హామీలు ఇచ్చారు. కేసీఆర్ సింగరేణి సంస్థను కన్నబిడ్డలా చూసుకున్నారని, ఆయన మార్గంలోనే హెచ్ఎంఎస్ ముందుకు సాగుతుందని తెలిపారు. హెచ్ఎంఎస్%-%జాగృతి కలయిక కార్మికుల బాగుకోసం విజేత కాంబినేషన్‌గా నిలుస్తుందని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని తీర్మానించారు.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

## బాంబే హైకోర్టుకు సైతం బాంబు బెదిరింపులు

తెలిపారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయమని పోలీసులు కోరినట్లు మరో న్యాయవాది తెలిపారు. బాంబు బెదిరింపు హెచ్చరికతో కోర్టు ప్రాంగణం, చుట్టుపక్కల పరిసరాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. హెచ్చరికలు వచ్చిన వెంటనే హైకోర్టులోని అన్ని బెంచీలు వెంటనే లేచి బయటకు పరుగులు తీశారు. దీంతో కోర్టులో గందరగోళ పరిస్థితులు తలెత్తాయి. న్యాయ మూర్తులు, న్యాయవాదులు, ప్రజలు భయంతో కోర్టు కాంప్లెక్స్ నుంచి బయటకు పరుగులు తీశారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌లు సహా భద్రతా దళాలు ఆ ప్రాంతానికి హుటాహుటీన చేరుకుని చర్యలు చేపట్టాయి. ముందు జాగ్రత్త చర్యగా అగ్నిమాపక వాహనాలు, అంబులెన్స్‌లను రంగంలోకి దించారు. స్నిఫర్ డాగ్‌లతో కూడిన బృందాలు కోర్టు ప్రాంగణాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాయి. అటు, ఢిల్లీ హైకోర్టుకు నేడు బాంబు బెదిరింపులు రావడంతో కోర్టు ప్రాంగణంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. హైకోర్టులో బాంబులు పెట్టినట్లు సెక్యూరిటీ సిబ్బందికి బెదిరింపు మెయిల్ వచ్చింది. అగంతకులు పంపిన మెయిల్‌లో హైకోర్టు ఆవరణలో మూడు ప్రదేశాల్లో ఆర్‌డిఎక్స్ అమర్చినట్లు పేర్కొన్నారు. బాంబు పెట్టిన నిందితులకు పాక్, ఐసిస్‌తో సంబంధాలున్నట్లు ప్రస్తావించారు. దీంతో ఈ వ్యవహారం మరింత టెన్షన్ క్రియేట్ చేసింది. వెంటనే అలర్ట్ అయిన అధికారులు రంగంలోకి దిగారు. కోర్టు కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తున్నాయి. బాంబు బెదిరింపులతో స్థానిక ప్రజలు సైతం తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే ఇప్పటివరకూ ఎటువంటి అనుమానాస్పద వస్తువును స్వాధీనం చేసుకోలేదు. బెదిరింపు ఈ-మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకోవడానికి, దాని వెనుక ఉన్న వారిని గుర్తించడానికి దర్యాప్తు జరుగుతోందని అధికారులు తెలిపారు. 'పవిత్ర శుక్రవారం పేలుళ్లకు పాకిస్థాన్ కుట్ర పన్నింది. జడ్జి గది/కోర్టు ప్రాంగణంలో 3 బాంబులు అమర్చారు. మధ్యాహ్నం 2 గంటలలోపు ఖాళీ చేయండి. మధ్యాహ్నం ఇస్లామిక్ ప్రార్థనల తర్వాత జడ్జి ఛాంబర్ పేలిపోతుంది' అనే సబ్జెక్ట్‌తో సదరు ఈమెయిల్ ఉంది. పంపినవారి ఈ-మెయిల్ ఐడీ 'ఎఖఅఅఎశీఓష్టఱ్‌.ష్టవజఱసఱఎఖఏశీబ్‌శ్రీశీని.ఛశీఎ' గా గుర్తించారు.

# రాష్ట్రపతి భవన్‌లో జగదీప్ ధన్‌ఖడ్

లేఖలో పేర్కొన్నారు. ఆయన నిర్ణయం అందరినీ షాక్‌కు గురి చేసింది. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోయారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వచ్చారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. ధన్‌ఖడ్‌ను తాము చేరుకోలేకపోతున్నామని, ఆయన ఎక్కడ ఉన్నారంటూ ప్రశ్నించారు. ఆయన ఆరోగ్యంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసినప్పటి నుంచి ధన్‌ఖడ్ గురించి ఎలాంటి సమాచారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన భద్రతపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది..? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా..? అని ప్రశ్నించారు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ ఎంపీలు ప్రయత్నించినట్లు- చెప్పారు. కానీ, ఆయన్ని చేరుకోలేకపోతున్నట్లు- వెల్లడించారు. ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలో జూలై 21 రాజీనామా తర్వాత అదృష్యమైన ధన్‌ఖడ్.. ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అధికారిక కార్యక్రమానికి హాజరై తనపై వస్తున్న వార్తలకు చెక్ పెట్టారు. ప్రమాణ స్వీకరం కార్యక్రమంలో మరో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పక్కనే కూర్చుని సంభాషిస్తూ కనిపించారు. ఎంతో ఉల్లాసంగానూ ఉన్నారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు- తెలిపారు. అయితే, నోట్ల కట్టల కేసుకు సంబంధించిన జస్టిస్ యశ్వంత్‌వర్మ అభిశంసన వ్యవహారంలో కేంద్రంతో విభేదాలు రావడం వల్లే ఆయన వైదొలిగినట్లు- విపక్షాలు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పదవిని వీడిన తర్వాత తొలిసారి ధన్‌ఖడ్ బయట కనిపించారు.

# రొంపికుంటలో దంపతుల మోసం

## - వంటవార్పుతో ఆందోళనకు దిగిన బాధితులు



పెద్దపల్లి (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా రొంపికుంట గ్రామానికి చెందిన గుమ్మడి హైమావతి%-%శ్రీనివాస్ దంపతులు భూముల విక్రయం పేరుతో, అప్పుల పేరుతో లక్షలాది రూపాయలు తీసుకుని తిరిగి ఇవ్వకపోగా, తమపైనే ఫిర్యాదులు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై శుక్రవారం పెద్ద ఎత్తున గ్రామస్థులు గుమ్మడి హైమావతి ఇంటి ఎదుట వంటవార్పు చేస్తూ నిరసనకు దిగారు. "మా డబ్బులు మాకు ఇప్పించండి%ొ% మాకు ప్రాణరక్షణ కల్పించండి%ొ% న్యాయం చేయండి" అంటూ గట్టిగా నినాదాలు చేశారు. బాధితుల్లో ఒకరు మాట్లాడుతూ, గుమ్మడి శ్రీనివాస్ తన వద్ద నుండి మూడు సంవత్సరాల క్రితం రూ.21 లక్షలు తీసుకుని పది గుంటల భూమి రిజిస్ట్రేషన్ చేస్తానని చెప్పినా, ఆ భూమిని అప్పటికే మరొకరికి విక్రయించి మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వ్యక్తి 2011లో రూ.4 లక్షలు అప్పు ఇచ్చినా ఈ రోజువరకు తిరిగి ఇవ్వలేదని ఆరోపించారు. అలాగే 2013లో రూ.3.50 లక్షలు, 2014లో రూ.2.50 లక్షలు అప్పుగా తీసుకుని ఇప్పటికీ చెల్లించక పోవడంతో పాటు బదులుగా స్థలం రాసి ఇస్తానన్న హామీ కూడా నెరవేర్చలేదని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులే ఈ దంపతుల అక్రమాలను బహిర్గతం చేశారు. గుమ్మడి శ్రీనివాస్ సోదరుడు రామకృష్ణ మాట్లాడుతూ, తమ తల్లి పేరున నాలుగు ఎకరాలు, తండ్రి పేరున మూడు ఎకరాలను శ్రీనివాస్ అక్రమంగా తన పేరిట పట్టా చేసుకున్నాడని ఆరోపించారు. ఆలస్యంగా ఈ విషయం తెలిసి ప్రశ్నించగానే తమపై వేధింపులు ప్రారంభించాడని ఆవేదన వ్యక్తం చేశారు. హైమావతి సోదరుడు మోహన్ కుమార్ మాట్లాడుతూ, తమ కుటుంబానికి చెందిన విశాఖపట్నంలో 35 సెంట్ల భూమిని ఆమె అక్రమంగా తన పేరిట పట్టా చేసుకుందని తెలిపారు.ఈ పరిణామంతో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు బాధితుల పక్షాన చేరి మద్దతు తెలిపారు. బాధితులు ఒక్కటే స్వరం వినిపించారు – "మాకు రావాల్సిన డబ్బులు, భూములు తిరిగి ఇవ్వండి. లేకపోతే న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు.

# బొంపల్లిలో క్వారీ బ్లాస్టింగ్‌పై రైతుల ఆందోళన...





పెద్దపల్లి (ఆకాంక్ష) : పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామ పరిసరాల్లో క్వారీల్లో జరుగుతున్న బాంబ్ బ్లాస్టింగ్‌పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు రోడ్డుపైకి వచ్చి రాస్తారోకోకు పాల్పడ్డారు. క్వారీల్లో నిరంతరంగా జరుగుతున్న పేలుళ్ల కారణంగా భూమి కంపిస్తున్నట్లు అనిపిస్తోందని, పంటలు తీవ్ర నష్టానికి గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.భూకంపాల్లా దద్దరిల్లుతున్న శబ్దాలు, గాలిలో వ్యాపిస్తున్న దుమ్ము కారణంగా పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆరోపించారు. "రోజూ బాంబులు పేలుతూనే ఉన్నాయి. పొలాల్లో పంటలు నిలబడలేని స్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు ఎలా బతకాలి?" అంటూ ఆందోళనకారులు ప్రశ్నించారు.ఇప్పటికే పలుమార్లు అధికారులను సమస్యపై అప్రమత్తం చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని రైతులు తీవ్రంగా తప్పుబట్టారు. పరిష్కారం లేని నేపథ్యంలో రోడ్డుపైకి వచ్చామని, ఇకపై తమ ఆవేదనను నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. క్వారీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా పంటలు నాశనం అయ్యాయని, రైతులకు తక్షణమే పరిహారం చెల్లించడంతో పాటు బాంబ్ బ్లాస్టింగ్ కార్యకలాపాలను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు.గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో రైతుల సమస్యపై అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# మారుపేర్ల కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- మెడికల్ బోర్డును తిరిగి పునరుద్ధరించాలి
- నష్టపోయిన 54 మంది కార్మికులకు మళ్ళీ మెడికల్ బోర్డు అవకాశం కల్పించాలి
- సింగరేణి లాభాలు 35 శాతానికి పైగా కార్మికులకు లాభాల వాటను చెల్లించాలి
- సింగరేణి సీఅండ్ఎండిని కోరిన హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్(ఆకాంక్ష) : సింగరేణి లాభాల్లో కార్మికులకు 35 శాతానికిపైగా వాటా ఇవ్వాలని, రాబోయే దసరాకు ముందే కార్మికులకు బోనస్ అందజేయాలని హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్, కార్మిక నాయకులు, కార్మిక కుటుంబాలతో కలిసి సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌ను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత, మరు పేర్లు అలియాస్ పేర్లతో ఉద్యోగంలో చేరి డిస్మిస్ అయిన నలుగురు కార్మికులను వెంటనే తిరిగి పునరుద్ధరించాలని కోరారు. అలాగే మెడికల్ బోర్డు కారణంగా నష్టపోయిన 54 మంది కార్మికుల వారసుల కోసం రీ మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని కోరినట్లు వెల్లడించారు.అదే విధంగా పదో తరగతి అర్హత లేనందున పెండింగ్‌లో ఉంచిన ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి, చదువు లేకున్నా డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న క్లరికల్ పరీక్షను తక్షణమే నిర్వహించి అభ్యర్థులకు న్యాయం చేయాలని సూచించారు.నాణ్యమైన వైద్యం కోసం నిమ్స్ టారిఫ్‌ను రద్దు చేసి, %జ+ూ% పాలసీ అమలు చేయాలని కవిత స్పష్టంచేశారు. భూనిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రత్యేక పాలసీ తీసుకురావాలని, గతంలో ఇచ్చిన 600 ఉద్యోగాల మాదిరిగా ఇతరులకు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.190/240 నిండిన బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్లుగా రెగ్యులరైజ్ చేయాలని, పెర్క్స్ అలవెన్సుపై ఉన్న పన్ను రద్దు చేయాలని కోరారు. ప్రతి ఏరియాలో %జదీాజు% స్కూల్స్ ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్య అందేలా చూడాలని సూచించారు.కవిత లేవనెత్తిన అంశాలపై పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని సింగరేణి సీఎండీ బలరాం నాయక్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

# చేతులెత్తేసిన మంత్రి జూపల్లి...

## - వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ భవితవ్యం అనిశ్చితం!



హైదరాబాద్ (ఆకాంక్ష) : రాజకీయ వేదికపై సంచలనానికి సంచలనాన్ని జోడించేలా మంత్రి జూపల్లి కృష్ణారావు చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో కలకలం రేపాయి. ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, తన ప్రసంగంలో హామీల విషయంలో పూర్తిగా చేతులెత్తేశారు.నేను ఎలాంటి హామీలు ఇవ్వను. ఎందుకంటే వచ్చేసారి మా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందో లేదో నాకు తెలియదు. నేనూ గెలుస్తానో లేదో చెప్పలేను. కాబట్టి హామీలు ఇవ్వడం సరైంది కాదని భావిస్తున్నా," అని మంత్రి బహిరంగంగా వ్యాఖ్యానించారు. జనాభాగస్వామ్యం, వాస్తవ పరిస్థితులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించిన జూపల్లి, "నా వంతుగా ప్రయత్నం చేస్తాను. నా నియోజకవర్గంలోనూ ప్రజలకు కావలసిన పనులు చేస్తాను. కానీ హామీలతో మోసం చేయను. అభివృద్ధి పనులు ఏవైనా అవసరమైతే వాటిని ముందుకు తీసుకువెళ్తా," అని స్పష్టం చేశారు.మంత్రి వ్యాఖ్యలు వినిపించగానే సభలో ఒక క్షణం స్తబ్దత నెలకొంది. సాధారణంగా నాయకులు ఎన్నికల దిశగా హామీలు, భవిష్యత్ వాగ్దానాలు చేస్తుంటే, వాటికి విరుద్ధంగా మంత్రి జూపల్లి వైఖరి ఆశ్చర్యపరిచింది. పార్టీ అంతర్గతంగా ఇప్పటికే సంక్షోభ పరిస్థితులు నెలకొన్న వేళ, ఆయన మాటలు కాంగ్రెస్ నాయకత్వాన్ని మరింత ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజలు కోరుకునే పనులు చేయడమే తనకు ముఖ్యమని, కానీ అధికార భవిష్యత్తుపై ఎలాంటి ధీమా లేదని చెప్పడం ద్వారా జూపల్లి వాస్తవ రాజకీయ పరిస్థితులను అద్దం పట్టినట్లే అని పర్యవేక్షకులు వ్యాఖ్యానిస్తున్నారు.జూపల్లి వ్యాఖ్యలతో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ శ్రేణుల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొందరు ఆయన నిజాయితీని ప్రశంసిస్తుండగా, మరికొందరు మాత్రం పార్టీకి ఇబ్బందులు తెచ్చే వ్యాఖ్యలుగా పరిగణిస్తున్నారు

# మల్లన్న మాటును పూడ్చకండి

## - మత్స్యకార సంఘం వినతిపత్రం





ఓదెల,పెద్దపల్లి(ఆకాంక్ష) :ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న "మల్లన్న చిన్న మాటు"ను పూడ్చివేయకుండా చూడాలని మత్స్యకార సహకార సంఘం నాయకులు ఆలయ ఈవోకు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు మంద కొమురయ్య ముదిరాజ్ కుల సంఘ పెద్దలతో కలిసి ఈ వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు నాలుగు వందల ముదిరాజ్ కుటుంబాలు ఈ మల్లన్న మాటు ఆధారంగా జీవనోపాధి కొనసాగిస్తున్నాయని వివరించారు. గతంలో కూడా ఈ మాటులో మట్టి నింపడం వల్ల సమస్యలు తలెత్తాయని, అప్పట్లో కూడా ఆలయ అధికారులకు వినతిపత్రం ఇచ్చామని గుర్తుచేశారు. కానీ మళ్లీ ఇప్పుడు అదే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.మంద కొమురయ్య మాట్లాడుతూ %-% "మా జీవనోపాధికై ఈ చిన్న మల్లన్న మాటులో రెండు లక్షల రూపాయల విలువైన చేప పిల్లలు వదిలాం. ఇప్పుడు మట్టి నింపడం వల్ల అవి చనిపోయే ప్రమాదం ఉంది. దీంతో ముదిరాజ్ కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిని వీధిన పడే పరిస్థితి వస్తుంది. తక్షణమే ఈ మట్టిని తొలగించి మమ్మల్ని ఆదుకోవాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ ఉపాధ్యక్షులు పెండం రాములు, కార్యదర్శి తూడి సురేష్, డైరెక్టర్లు పిట్టల రవి, పసెడ్ల స్వామి, తూడి రాజయ్య, పోచవేణి విజ్జిగిరి, సభ్యులు గరిగంటి శేఖర్, మంద ధనుంజయ, కుక్కల కృష్ణ, తూడి శంకర్, పిట్టల నర్సింగం, అంజి, రాజయ్య, మధునయ్య, దస్తగిరి, సాయిలు, అనుదీప్, చందు, తిరుపతి, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణాలల్లో నాణ్యత పాటించాలి

## - మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు


జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 12 : గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణాలల్లో నాణ్యత పాటించాలని, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మహా ముత్తారం మండలం బోర్లగూడెంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్ వాడి భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారు మూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, అంగన్ వాడి కేంద్రాలు, పంచాయతీ భవనాలు వంటి ప్రజా సదుపాయాలను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామంలో మురుగు నీరు నిల్వ ఉం డకుండా మురుగు కాల్వలు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. పేదల జీవితాల్లో మార్పుకు కృషి చేస్తున్నామని, ఆక్రమంలోనే రేషన్ కార్డులు, పేదలకు, సన్న బియ్యం, 200 లోపు యూనిట్లకు ఉచిత విద్యుత్తు, 500లకే సబ్సిడీపై సిలెండ ర్లు, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథ కం రాష్ట్ర సభ్యులు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజా బాపు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిర్మల సమ్మయ్య, పి.ఆర్.ఈ.ఈ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## - లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్

లక్షెట్టిపేట, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 : ఈనెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని లక్షేటిపేట ఎస్సై గోపతి సురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని, పోరాడితే ఒక్కరే గెలుస్తారని, కానీ రాజీపడితే ఇద్దరు గెలుస్తారని పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసుల సామరస్య పరిష్కారానికి ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని తెలిపారు. లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలంటే రాజీపడదగిన సివిల్, క్రిమినల్ కేసులను, చిన్న కేసులను, ట్రాఫిక్ చలాన్‌లను తక్కువ ఖర్చుతో త్వరగా పరిష్కరించుకోవడానికి ఉన్న అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

# దండేపల్లిలో అటవీ సిబ్బందిపై ఆక్రమణదారుల ప్రణాళికాబద్ధ దాడి



మంచిర్యాల (ఆకాంక్ష) : మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం తాళ్లపేట రేంజ్, లింగాపూర్ బీట్ పరిధిలో అటవీ సిబ్బందిపై ఆక్రమణదారులు ప్రణాళికాబద్ధంగా దాడి చేసిన ఘటన కలకలం రేపింది. దమ్మనపేట, మామిడిగూడ గ్రామాలకు చెందిన ఆక్రమణదారులు కత్తులు, గొడ్డళ్లు, కర్రలతో విరుచుకుపడి ముగ్గురు అటవీ సిబ్బందిని తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిలో ఎఫ్ఎస్ఓ బాలకృష్ణ, ఎఫ్బీవో పరమేశ్వర్, బేస్ క్యాంప్ వాచర్ రాజేందర్ తీవ్రంగా గాయపడ్డారు. కళ్లలో మిరప పొడి చల్లడమే కాకుండా తరుముతూ చంపేస్తామని బెదిరించినట్లు గాయపడిన సిబ్బంది తెలిపారు. ఈ దాడి పూర్తిగా ప్రణాళికాబద్ధంగానే జరిగిందని, సిబ్బందిని ప్రాణాలు తీసే ఉద్దేశంతోనే ఆక్రమణదారులు ముందుకొచ్చారని అధికారులు స్పష్టం చేశారు. ఘటనా స్థలంలో సృష్టించిన ఉద్రిక్తతకు సంబంధించిన ఫొటోలు కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన సిబ్బందిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై ఇప్పటికే దండేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ అధికారులు డిమాండ్ చేశారు.

**ఉద్దేశపూర్వకంగానే దాడి జరిగింది – రేంజ్ అధికారి సుష్మ**

ఈ ఘటనపై తాళ్లపేట అటవీ రేంజ్ అధికారి వి. సుష్మ స్పందిస్తూ, "లింగాపూర్ బీట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అటవీ సిబ్బందిపై దమ్మనపేట, మామిడిగూడ ప్రాంతాల ఆక్రమణదారులు ప్రణాళికాబద్ధంగా దాడి చేశారు. ఎఫ్ఎస్వో బాలకృష్ణ, ఎఫ్బీవో పరమేశ్వర్, వాచర్ రాజేందర్ పై కొడవళ్లు, గొడ్డళ్లు, కర్రలతో దాడి చేయడమే కాకుండా మిర్చి పొడిని బలవంతంగా కళ్లలో రుద్దారు. గుంపుగా తరుముతూ ప్రాణహాని కలిగించే ఉద్దేశంతోనే ఈ దాడి జరిగింది" అని పేర్కొన్నారు. అటవీ భూములను ఆక్రమించేందుకు కొందరు దుండగులు ఈ రకమైన హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని, ఇకపై ఇలాంటి ఘటనలను సహించబోమని హెచ్చరించారు. నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసామని రేంజ్ అధికారి తెలిపారు.

### బహిరంగ బెదిరింపుల వెనుక దాగివున్న

# ఖద్దర్ చొక్కా నాయకుడు ఎవరు...?

**– 30మందికి పైగా వైద్య సిబ్బంది ఇబ్బంది పడుతున్న వారి సమస్యలు పట్టించుకోరా...?**



గోదావరిఖని (ఆకాంక్ష) : సిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ వ్యవహారం ఉద్రిక్తతలు తలెత్తాయి. ఆసుపత్రిలో పని చేస్తున్న దాదాపు 30 మందికి పైగా వైద్యులు, సిబ్బంది తమపై జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తుతున్నారు. కానీ అధికారులు, నాయకులు మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కేవలం వంద రూపాయలు తీసుకున్నారని ఇద్దరు కింది స్థాయి ఉద్యోగులపై తక్షణ చర్యలు తీసుకున్న అధికారులు, సిబ్బందిపై ప్రిన్సిపాల్ పెత్తనం, బెదిరింపులపై మాత్రం కనీస స్పందన చూపకపోవడం ప్రశ్నార్థకంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. తనకు వ్యతిరేకంగా వినతి పత్రం ఇచ్చారని సిబ్బందిని తన చాంబర్‌కు పిలిపించి బహిరంగంగా బెదిరించిన ఘటన చోటు చేసుకున్నా ప్రిన్సిపాల్ వ్యవహార శైలిపై అధికారులు స్పందించకపోవడం పట్ల ఎన్నో అనుమానాలు తలెత్తుతున్నాయి. తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన వినతిపత్రాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రిన్సిపాల్ వైఖరిని పట్టించుకోవడం లేదని కొంత మంది వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ ఒత్తిళ్ల కారణంగానా లేక మారేతార కారణంగానా అధికారులు, ప్రజా ప్రతినిధులు మౌనం పాటిస్తున్నారో అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎవరైనా చిన్న తప్పు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం అని చెప్పే నేతలు, అధికారులు%ొ% 33 మంది సిబ్బంది గోడును ఎందుకు పట్టించుకోవడం లేదు..? ఉద్యోగులను బహిరంగంగా బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనుకాడుతున్నారు?" అని వైద్య వర్గాల నుండి ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రిలో నెలకొన్న ఈ వివాదం, సిబ్బందిపై జరుగుతున్న వేధింపులు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వైద్యులు మరోసారి గళమెత్తారు. సమస్యను పరిష్కరించకుంటే తీవ్ర ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# జగిత్యాలలో తహసీల్దార్ లైంగిక వేధింపులు

**– పెగడపల్లి తహసీల్దార్ రవీందర్‌ను అరెస్టు చేసిన జగిత్యాల పోలీసులు**

జగిత్యాల(ఆకాంక్ష) : జిల్లాలో మరోసారి ఓ అధికారి ప్రవర్తన వెలుగులోకి వచ్చింది. పెగడపల్లి తహసీల్దార్ రవీందర్‌ను లైంగిక వేధింపుల ఆరోపణలపై జగిత్యాల పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాల కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక విచారణ బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాల్లో భాగంగా, జగిత్యాల పట్టణానికి చెందిన ఓ మహిళా ఉద్యోగినిని తహసీల్దార్ రవీందర్ ఉన్న టీమ్‌లో నియమించారు. అయితే విధి నిర్వహణలో భాగంగా ఉన్న ఆ ఉద్యోగినిపై రవీందర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఫిర్యాదు అందింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు వెంటనే పోలీసులు చర్యల్లోకి దిగి, తహసీల్దార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన జిల్లా ఉద్యోగ వర్గంలో ఆగ్రహం రేపగా, ప్రజలు కూడా అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు. బాధితురాలికి న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# సొంతింటి కల నెరవేర్చాలని కార్మికుల డిమాండ్

**– సీఐటీయూ ఓపెన్ బ్యాలెట్ ఉద్యమంలో ఉత్సాహం**





గోదావరిఖని (ఆకాంక్ష) : సింగరేణి కార్మికుల చిరకాల కోరిక అయిన సొంతింటి కల సాధన కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓపెన్ బ్యాలెట్ ఉద్యమం రెండవ రోజు ఉత్సాహంగా కొనసాగింది. ఆర్జీవన్ ఏరియాలోని సీఎస్పీ%-%1 జీడీకే 11 ఇంక్లైన్ వద్ద శుక్రవారం కార్మికుల అభిప్రాయ సేకరణకు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్జీవన్ కార్యదర్శి మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ, కార్మికుల నుంచి లభిస్తున్న విస్తృత స్పందనతో సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి సొంతింటి కలను నిజం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సింగరేణి సంస్థ స్థలాలు అక్రమాలకు గురవుతున్నాయని, వాటిని అరికట్టి 250 గజాల స్థలాలు కేటాయించి, ప్రతి కార్మికుడికి 30 లక్షల వడ్డీ లేని రుణం అందిస్తే ఇల్లు నిర్మాణం సాధ్యమవుతుందని సూచించారు. అలాగే సంస్థలో కాలం చెల్లిన క్వార్టర్లు 60% ఉన్నాయని, వాటిని కూల్చివేయకుండా కార్మికుల పేర్లకు పట్టాలు జారీ చేస్తే సొంతిల్లు కల నిజమవుతుందని అన్నారు. కానీ యాజమాన్యం పాత క్వార్టర్లను కూల్చివేసి కొత్త క్వార్టర్లు నిర్మించడానికి మొగ్గు చూపుతుండటం సంస్థకు నష్టమని విమర్శించారు. అధికారుల అవినీతి, కమిషన్ల కక్కుర్తి కారణంగా సింగరేణి సమస్యల్లో కూరుకుపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పోరాటాన్ని అడ్డుకునేందుకు కొందరు యూనియన్లు, యాజమాన్యం కుట్రలు పన్నినా, పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై విజయవంతం చేయడం ఆనందకరమని శ్రీనివాస్ అన్నారు. సింగరేణి కార్మికులు అహర్నిశలు శ్రమించి కంపెనీకి కోట్ల లాభాలు తెస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 42 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా కంపెనీని కష్టాల్లో నెట్టివేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పోరాటం సొంతిల్లు సాధించే వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటంలోకి దిగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, ఆసరి మహేష్, బి. రఘువరన్, జంగాపల్లి మల్లేష్, బొగ్గారం శ్రీనివాసరావు, ఇప్పలపల్లి సతీష్ కుమార్, వంగల శివరాం రెడ్డి, పోలేటి నరేష్, జలగం సత్యనారాయణ రావు, రవి ప్రసాద్, మునుకుంట్ల రామన్న, గాండ్ల రమేష్, మహేందర్ రాజు, మామిడి మల్లయ్య, రవీందర్ రెడ్డి, పెద్దపల్లి చంద్రశేఖర్, ముల్కల శ్రీకాంత్, కొమ్మ రమేష్, కర్మచలం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా నిందితుడి అరెస్ట్





ఓదెల, పెద్దపల్లి (ఆకాంక్ష) : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్, సుల్తానాబాద్ సర్కిల్‌కు చెందిన పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా జరుగుతుండగా పోలీసులు ఒకరిని అరెస్ట్ చేసి గంజాయి, కారు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. హుస్నాబాద్‌కు చెందిన కంసాని అరుణ్ అనే 20 ఏళ్ల యువకుడు డ్రైవర్, టైల్స్ వర్క్ చేస్తూ డబ్బులు సరిపోక గంజాయి వ్యాపారం వైపు మళ్లాడని విచారణలో తేలింది. అతడి వద్ద నుంచి 4.098 కిలోల ఎండు గంజాయి, విలువ రూ.2,04,000/-, ఒక ఎర్టిగా కారు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి స్నేహితులు బొల్లెద్దు మహేందర్, చీమల ఆకాష్ అనే ఇద్దరు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే అదుపులోకి తీసుకునే చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. పోత్కపల్లి శివారులోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ ముందు వాహన తనిఖీలు జరుగుతుండగా ఎస్ఐ దీకొండ రమేష్ ఒక కారు అనుమానాస్పదంగా కదులుతున్నట్లు గుర్తించి ఆపగా నిందితుడు పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి రవాణా చేస్తున్నట్లు అంగీకరించాడు. కారు డిక్కీలో గంజాయి ప్యాకెట్లు లభించగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఇల్లందు ప్రాంతానికి చెందిన మహేందర్, ఆకాష్‌లతో పరిచయం పెంచుకున్న అరుణ్, వీరితో కలిసి ఓడిశా రాష్ట్రం నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి హుస్నాబాద్, కరీంనగర్, గోదావరిఖని, పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల ప్రాంతాలలో విద్యార్థులు, ఇతరులకు ఎక్కువ ధరకు అమ్ముతూ లాభాలు సంపాదించాడని పోలీసులు తెలిపారు. ఒక కిలో గంజాయిని ఎనిమిది వేల రూపాయలకు కొనుగోలు చేసి, స్థానికంగా యాభై వేల రూపాయలకు అమ్ముతున్నాడని విచారణలో తెలిసింది. గంజాయి పండించినా, తరలించినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి ఏసీపీ హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో సీఐ సుల్తానాబాద్ జి. సుబ్బారెడ్డి, ఎస్ఐ దీకొండ రమేష్, ఏఎస్ఐ రత్నాకర్, పీసీలు రాజు యాదవ్, హరీష్, రాము, శివశంకర్, రాజేందర్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. వీరిని ఏసీపీ అభినందించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, డీసీపీ పి. కరుణాకర్ పర్యవేక్షణలో ఈ చర్య చేపట్టినట్లు అధికారులు వివరించారు.

# కొత్తగూడెంలో సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు బిఎంఎస్ మహాధర్నా

**– సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**

భద్రాద్రి–కొత్తగూడెం,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 : సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, డిమాండ్స్ సాధన కోసం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బిఎంఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు మహా ధర్నా పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ ధర్నాకు యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు బి.రామ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఎబికెఎంఎస్ కార్యదర్శి పి.మాధవ నాయక్, రాష్ట్ర బిఎంఎస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రామ్మోహన్, యూనియన్ కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సి.హెచ్. మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిఎంఎస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రామ్మోహన్ మాట్లాడుతూ, రాజకీయ నాయకులు మారినట్లుగా కాకుండా, నిజాయితీగా కార్మికుల సంక్షేమం కోసం పోరాడే నాయకులే కార్మిక రంగంలో కొనసాగాలన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం వైఫల్యం కారణంగా, బిఎంఎస్ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర బిఎంఎస్ తరఫున సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సిహెచ్ మహేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా, కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కి అడగవలసిన పరిస్థితి రావడం ఈ దేశ రాజకీయ వ్యవస్థ వైఫల్యమని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన అన్ని వసతులను తక్షణమే కల్పించాలని అయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.మాధవ నాయక్ మాట్లాడుతూ, అఖిల భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జూలై 23 నుండి సెప్టెంబర్ 12 వరకు మూడు దశల ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

# రామగుండంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాద్ రావుకు ఘన స్వాగతం





గోదావరిఖని (ఆకాంక్ష) : బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమితులైన గౌరవనీయులు వెరబెల్లి రఘునాద్ రావు తొలిసారిగా రామగుండం నియోజకవర్గంలో పర్యటించగా, స్థానిక పార్టీ శ్రేణులు ఉత్సాహభరిత స్వాగతం పలికాయి. రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బీ పవర్ హౌస్ వద్ద రాష్ట్ర ఉపాధ్యక్షుడికి ఘనంగా స్వాగతం అందించారు. అనంతరం భారీ ర్యాలీగా బయలుదేరి గౌరవనీయులను గోదావరి వంతెన వరకు తీసుకెళ్లి, అక్కడి నుండి మంచిర్యాల దిశగా సాగనంపారు. ఈ సందర్భంగా ప్రాంతం నిండా బీజేపీ జెండాలు, నినాదాలతో ఉత్సవ వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొని శోభాయమానంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమయ్య, ఊరగొండ అపర్ణ, బోడకుంట సుభాష్, ముస్కుల భాస్కర్ రెడ్డి, కొడూరి రమేష్, పిడుగు కృష్ణ, తోట కుమారస్వామి, అంకరి భరత్, సిలువేరు అంజి, జక్కుల నరహరి, మామిడి వీరేశం, పెంద్యం సత్యనారాయణ, పల్లికొండ నర్సింగ్, కందుల సంతోష్, కోసనూరి రాకేష్ రెడ్డి, ఆలకుంట మహేష్, కొల్లూరి లక్ష్మణ్, జక్కన బాలు, ఏరుకొండ తిరుపతి, పద్మ, చిలువేరు కుమార్, దామరకుంట గణేష్, అల్లనేరడి సంతోష్, రేగొండ సంతోష్, గాండ్ల శివకృష్ణ, గుమ్ముల సంపత్, మంతెన సంపత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. రఘునాద్ రావు పర్యటనతో రామగుండం ప్రాంతంలో పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నట్లు నాయకులు పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 : జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జనార్ధన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులుతో పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. స్వచ్ఛభారత్ పథకం క్రింద బహిరంగ మల, మూత్ర విసర్జనను నియంత్రిస్తూ చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల భవనాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పరిధిలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, నిర్మాణానికి అనువైన స్థలాలను పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గుర్తించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. 2 సింగిల్ యూజ్ వేస్ట్ ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్ల ఏర్పాటుకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, ప్లాస్టిక్ వేస్ట్ నిర్వహణ క్రింద మంజూరైన నిధులను సద్వినియోగపర్చాలని తెలిపారు. కమ్యూనిటీ కాంప్లెక్స్, చైల్డ్ కేర్ యూనిట్లు, వర్కింగ్ ఉమెన్ వసతి గృహాలు, వృద్ధాశ్రమాలు, సిసి రోడ్లు, మురుగు కాలవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇందిరా మహిళా శక్తి భవనం, ప్రహరీగోడలు, మూత్రశాలలు, త్రాగునీరు ఇతర నిర్మాణ పనులు, సౌకర్యాల కల్పనలో పనులు వేగవంతం చేయాలని, ప్రారంభం కాని నిర్మాణాల కొరకు స్థలాలను గుర్తించాలని, ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టే నిర్మాణాలకు ఇసుక ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు నిబంధనల ప్రకారం త్వరగా పూర్తి చేయాలని, విధులలో నిర్లక్ష్యం, అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భైంసా మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల ఆగ్రహం

### - ఏడు నెలలుగా జీతాలు రాక సేవలు బహిష్కరణ - అధికారుల నిర్లక్ష్యం ఎండగట్టిన కార్మికులు

### - కమిషనర్ రాజేష్ కుమార్ వీడియోలో హామీ



నిర్మల్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 : నిర్మల్ జిల్లా భైంసా మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య కార్మికులు, ఆటో డ్రైవర్లు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఏడు నెలలుగా వేతనాలు అందకపోవడం, ఈఎస్ఐ, పీఎఫ్ నిధులు ఖాతాల్లో జమ చేయకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మున్సిపల్ ప్రధాన ద్వారం వద్ద సమావేశమై విధులు బహిష్కరించారు. మున్సిపాలిటీలో 140 పైగా కాంట్రాక్టు, పట్టణ ప్రగతి కార్మికులు పని చేస్తున్నారు. ఒక్కో కార్మికుడికి నెలకు ?14,500 చెల్లించాల్సి ఉండగా కేవలం ?10,500 మాత్రమే ఇస్తున్నారని, మిగిలిన ?2,500 పీఎఫ్ పేరుతో కోతపెడుతున్నారని వారు ఆరోపించారు. అయితే ఇప్పటివరకు ఆ పీఎఫ్ డబ్బులు ఎక్కడ జమయ్యాయో ఎటువంటి పత్రాలు ఇవ్వలేదని కార్మికులు వాపోయారు. పైగా ఒక్కో కార్మికుడి దగ్గర నుంచి ?2,500 వసూలు చేసినా ఆ డబ్బుల గమ్యం తెలియదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు నెలకు ?31 లక్షలు ఖర్చవుతుంటే, కార్మికుల జీతాలు మాత్రం పెండింగ్లో ఉండటం దారుణమని విమర్శించారు. జీతాలు రాక కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయని, పిల్లల చదువు కూడా దెబ్బతింటోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు అడిగితే ఉద్యోగాల నుంచి తొలగిస్తామనే బెదిరింపులు వస్తున్నాయని, తమ స్థానంలో కొత్త వారిని నియమించి డబ్బులు వసూలు చేసుకోవాలనే ప్రయత్నం జరుగుతోందని వారు ఆరోపించారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పని చేసినా, నేడు తమ జీవితాల్లో చీకటే మిగిలిందని కార్మికులు ఆవేదన చెందారు. ఇదిలా ఉండగా భైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్ వీడియో సందేశం విడుదల చేశారు. నిధుల కొరత కారణంగా వేతనాల్లో ఆలస్యం జరిగిందని, త్వరలోనే బకాయిలను చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈఎస్ఐ, పీఎఫ్ సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.





## ఫోటో ట్రేడ్ ఎక్స్ పో ను విజయవంతం చేయండి

### - కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించిన పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు

మందమర్రి,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 : తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం, ఫోటో టెక్, ఎడిట్ పాయింట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అప్పసు రామన్న, పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి లు కోరారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎక్స్ పో కార్యక్రమం వాల్ పోస్టర్లను పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజాలింగు మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోటోగ్రఫీ సృజనాత్మక పూర్తిగా మారిందని, ఇటువంటి ఎక్స్ పో లకు కొత్త పరికరాలు డిజిటల్ టెక్నాలజీ ఫోటోగ్రాఫర్ లకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.




## 15న మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలు ప్రారంభం

### - మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవేందర్

మంచిర్యాల, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 : కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 15న మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో కేంద్ర హెూమ్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా వందే భారత్ రైలు ప్రారంభించడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవేందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 15న ఉదయం 8.15 గంటలకు మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందే భారత్ 20101 నాగ్ పూర్-సికింద్రాబాద్ రైలును జెండా ఊపి ప్రారంభించడం జరుగుతుందని, అధికారులు, ప్రజలు హాజరై, ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## ఫారెస్ట్ భూములపై అక్రమాల పర్వం

### అన్నారం శివారులో నిర్లక్ష్యపు అధికారులు

మెదక్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 : పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం గ్రామ శివారులో ఫారెస్ట్ భూములు కబ్జాలకు గురవుతున్నాయి. స్థానికంగా జరుగుతున్న ఈ అక్రమాలకు సంబంధించి గ్రామస్తులు పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించినా,వారు'మాకు సంబంధం లేదు'అన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓక అధికారి రిటైర్మెంట్ దగ్గరగా ఉన్నానని,అందుకే తాను పట్టించుకోవడం లేదని స్పష్టంగా చెప్పాడని గ్రామస్తులు తెలిపారు. ఇక ఈభూములపై ఇప్పటికే కొంతమంది లెవెలింగ్ పనులు జరిపి సొంతం చేసుకున్నట్లు సమాచారం.మరోవైపు భూమి విషయంలో ఇరువర్గాల మధ్య తగాదాలు చెలరేగి కొట్లాటల దాకా వెళ్లాయి.చివరికి పోలీసులు జోక్యం చేసుకోవాల్సి రావడంతో ఇరువర్గాలు స్టేషన్ చేరగా, పెద్దమనుషులు మధ్యవర్తిత్వం చేసి నచ్చచెప్పినట్లు తెలుస్తోంది.అయితే,ఈ పరిణామాలు స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. "ఫారెస్ట్ భూములను ఇలా కబ్జా చేసుకుంటే, మిగతా ప్రకృతి సంపదకు రక్షణ ఎక్కడుంది?" అనే ప్రశ్నలు లేవుతున్నాయి.అధికారులు తమ బాధ్యతలను విస్మరించి పక్కన నిలబడితే ఇక మిగిలిన అడవి భూములు కూడా అక్రమాలకు గురయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి,అన్నారం శివారు ఫారెస్ట్ భూములను రక్షించకపోతే, భవిష్యత్తులో ఈప్రాంతంలో అడవి అడుగుజాడ కూడా కనబడదనే తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.ఫారెస్ట్ భూముల కబ్జాలపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ప్రత్యేక దళాలను నియమించాలి.లేకపోతే ప్రకృతి సంపద కాపాడే అవకాశాలు కష్టమని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్జెడి

లక్షెట్టిపేట, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 : లక్షెటిపేట మున్సిపాలిటీలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం రీజినల్ జాయింట్ డైరెక్టర్ కే.సత్యనారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినిల ప్రగతిని అలాగే హాజరును పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో జరుగుచున్న బయో సైన్స్ కాంప్లెక్స్ మీటింగ్ ను ఉద్దేశించి మాట్లాడూతూ పలు సూచనలు చేశారు. కాంప్లెక్స్ లో చర్చించిన విషయాల ద్వారా పాఠశాలల్లో విద్యార్థి సర్వతో ముఖాబివృద్ధికై ప్రణాళికలు చేసుకోవాలని మరియు భవిత్ సెంటర్ ను డ్రైవరీ స్కూల్ ను సందర్శించి ఉపా ధ్యాయులందరికి విద్యార్థుల హజరు శాతం పెంచవిధంగా బోధన చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట లక్షెటిపేట మండల విద్యాధికారి జి.శైలజ, ఉపా ధ్యాయులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

### - మాజీ కౌన్సిలర్ చింత సువర్ణ-అశోక్...

లక్షెట్టిపేట, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని లక్షెటిపేట మున్సిపాలిటీ 14వ మాజీ కౌన్సిలర్ చింత సువర్ణ-అశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్ర వారం స్థానిక విశ్రాంతిభవన ఆవరణలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో 14వ వార్డు ఆఫీసర్ గా ఇంతకాలం ప్రజలకు తన సేవలందించిన మానస కు శాలువాను కప్పి ఘనంగా వీడ్కోలు పలికిన వార్డు ప్రజలు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజలంత సంతోషంగా ఉన్నారు

## మంత్రి వివేక్ వెంకట స్వామి



లక్షేటిపేట, (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలందరు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కార్మిక, బొగ్గు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం లక్షేటిపేట మున్సిపాలిటీలోని కాంగ్రెస్ నాయకులను కలిసి ఉత్కూర్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన బీసీ రిజర్వేషన్, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకుందని తెలిపారు. కానీ కొంతమంది నాయకులు కావాలని పనిగట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రైతులకు కావలసిన యూరియా ను కేంద్ర ప్రభుత్వం సకాలంలో తెలంగాణకు అందజేయక రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని అన్నారు. రైతులు ఎవరు కూడా యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని త్వరలోనే యూరియా కొరతను తీరుస్తామని హామీనిచ్చారు. అనంతరం లక్షెట్టిపేట మండల తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని ఉద్యమకారుడు కళ్యాణం రవి మంత్రి దృష్టికి తీసుకెళ్లాడు. అనంతరం టీ తాగుతు కార్యకర్తలతో ముచ్చటించాడు. ఈ కార్యక్రమంలో దమ్మ సునిల్, మాలేం చిన్నయ్య, మినుముల శాంతి కుమార్, కళ్యాణం రవి, కొండ నరేష్, మూల కిషన్ గౌడ్, తోట మల్లేష్, పెరుగు తిరుపతి, దమ్మ నారాయణ, ఆర్సే శ్రీనివాస్, మూల లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి : జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 : పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు, ఇన్వెస్టిగేషన్, చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి, కోర్టులలో నెరస్తులకు శిక్షలు పడేవిధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ఇన్వెస్టిగేషన్ అండ్ బిల్డింగ్ ది కేస్ ఫైల్" అంశంపై పోలీసు అధికారుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ..నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని అన్నారు. కేసుల దర్యాప్తు ఒక సమగ్ర ప్రక్రియ అని, ఎఫ్ఐఆర్ నమోదు నుండి చార్జిషీట్ సిద్ధం చేయడం వరకు ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని అన్నారు. కేసు ఫైల్ తయారీలో ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రంగా సిద్ధం చేస్తేనే కోర్టులో న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో, నాన్ గ్రేవ్, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో, గంజాయి మరే ఇతర మత్తు పదార్థాల కేసులలో పక్కా ప్రొసీజర్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, త్వరగతిన కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. సాక్ష్యాలను సేకరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీసీటీవీ ఫుటేజీ, డిజిటల్ ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాల ప్రాధాన్యం, సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేసే పద్ధతులు, కొత్త చట్టాలకు సంబంధించిన ముఖ్య నిబంధనలు, చార్జిషీట్ ఫైల్‌ను సక్రమంగా సిద్ధం చేసే విధానం, కేసుల దర్యాప్తులో తలెత్తే సవాళ్లు, వాటిని అధిగమించే పద్ధతులపై ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు దర్యాప్తు విధానంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. డిఎస్పి రఘుచంధర్, సి.ఐలు అనిల్ కుమార్, సురేష్, సుధాకర్, రామ్ నర్సింహా రెడ్డి, రవి, కరుణాకర్, ఎస్.ఐలు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



ఆసిఫాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెం బర్ 12 : ప్రభుత్వ ఆసుపత్రుల కు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్‌దోత్రేఅన్నారు. శుక్రవారం జిల్లాలోని తిర్యాణి మండలం గిన్నెదరి గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే ప్రజల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రి పరిసరాలుశుభ్రంగా ఉంచాలని, చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే ప్రజలపట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించాలని, విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామంలో గల గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు శాతం, తరగతి గదులు, బోధన పద్ధతులు, మధ్యాహ్న భోజన నాణ్యత అంశాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని, 10వ విద్యార్థులకు గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులను ప్రత్యేకంగా బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు గైరహాజరు కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆశ్రమ పాఠశాలలలో గల పాత వస్తువులను తొలగించాలని, పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు.






# జిల్లాలో గంజాయిని కనుమరుగు చేస్తాం : ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

## - 62.7 లక్షలు రూపాయల విలువైన 627 గంజాయి మొక్కలు స్వాధీనం

## - రెండు కేసులు నమోదు, ఒకరి అరెస్ట్, ఇద్దరు పరారీ

ఆదిలాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 12 : ఆదిలాబాద్ జిల్లాలో గంజాయిని పూర్తిగా రూపుమాపి కనుమరుగు చేస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శుక్రవారం గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడారు. గుడిహత్నూర్ మండలం తోషం గ్రామ శివారులో తోషం గ్రామస్తులైన నిందితులు తమ పంటచేళ్లలో 627 గంజాయి మొక్కలను పండిస్తుండగా సిసిఎస్, ఇచ్చోడ సర్కిల్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. తోషం గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు మరుసుకోల దేవరావు, జగన్ నగేష్ లు అక్రమంగా గంజాయి సాగు చేస్తూ పట్టుబడ్డారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో గంజాయి పండించడం జరిగిందని, వీరిపై గాంజాయ్ చట్టం ఎన్ డి పి ఎస్ ప్రకారం గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పెడచెవిన పెడుతూ ఇలాంటి గంజాయి మొక్కల పెంపకం చేస్తున్న వారిపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. వీరికి ప్రభుత్వం పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో మొదటి నిందితుడు దేవరావును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని మిగిలిన ఇద్దరిని పట్టుకోవడంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి అన్వేషించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి యువత భవిష్యత్తును, జీవితాలను నాశనం చేస్తుందని, గంజాయి వల్ల కలుగు అనర్థాలు ఎన్నో ఉన్నాయని, గాంజాయ్ సేవించడం, వర్తకం చేయడం, రవాణా చేయడం, పండించడం లాంటివి చేయకూడదని, ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు. పట్టుకున్న గంజాయి మొక్కల విలువ దాదాపు బహిరంగ మార్కెట్లో 62 లక్షల 70 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ఒక్కొక్క మొక్క పదివేల చొప్పున బహిరంగ మార్కెట్లో విక్రయించడం జరుగుతుందని గంజాయి పండించడం పట్ల, మాదకద్రవ్యాల పట్ల జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తతతో ఉంటూ గంజాయిని జిల్లా నుండి తరిమి వేయడం లక్ష్యంగా విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. ప్రజలందరికీ జిల్లా ఎస్పీ సూచనలు ఇస్తూ గంజాయి పై ఎలాంటి సమాచారం ఉన్న 8712659973 నంబర్ కి వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని సమాచారం జిల్లా ఎస్పీ గారికి నేరుగా అందించబడుతుందని తెలిపారు.




# ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయం

## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్

మంచిర్యాల, (ఆకాంక్ష న్యూస్) : విద్యార్థి స్థాయి నుండి ఉన్నత ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లిలో గల ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల, బాలుర వసతి గృహంలో గతంలో విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల, సంక్షేమ వసతి గృహంలో విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు చిన్నతనంలోనే ఆశయాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ప్రయత్నించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు కళాశాల సమయంలో ఉన్నత ఉద్యోగాలలో పని చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న అధికారులను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. పూర్వ విద్యార్థులైన సన్మాన గ్రహీతలను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగేందుకు విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులు జి విలాస్ (టీచర్), సిహెచ్ రాజన్న (కానిస్టేబుల్ ), జి ప్రదీప్ (కానిస్టేబుల్ ), జి వెంకటస్వామి (కానిస్టేబుల్), డి శ్రీకాంత్ (కానిస్టేబుల్), సిహెచ్. శ్రీనివాస్ (కానిస్టేబుల్), డి సుగుణాకర్ (జూనియర్ అసిస్టెంట్), వి వికాస్ (జూనియర్ లైన్మెన్), ఏ సాయి కృష్ణ (జూనియర్ లైన్మెన్) లను సత్కరించారు.




# గిరిజన ప్రగతి కోసం ఢిల్లీ లో సదస్సు

## -పాల్గొన్న భద్రాచలం ఐటీడీఏ పీఓ రాహుల్

భద్రాచలం, (ఆకాంక్ష న్యూస్) : భారత రాష్ట్రపతి ఆదేశాల మేరకు గిరిజన అభివృద్ధి-2047 దృష్టి కోణంలో జరుగుతున్న పురోగతిని సమీక్షించేందుకు, భవిష్యత్తు రోడ్డు మ్యాప్ ను రూపొందించేందుకు వివిధ రాష్ట్రాల గిరిజన సంక్షేమ కార్యదర్శులు, ప్రాజెక్ట్ అధికారులతో నిర్వహించిన గిరిజన మంత్రిత్వ శాఖ జాతీయ సదస్సులో పాల్గొనడం జరిగిందని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తెలిపారు. ఈనెల 9, 10 తేదీలలో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన సదస్సులో ఆయన పాల్గొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ఏరియా పరిధిలో ఉన్న 19 మారుమూల మండలాలలోని 130 గ్రామాలలో ఆది కర్మయోగి అభియాన్, దర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్, పీఎం జన్మన్, అటవీ హక్కుల చట్టం అమలు తీరుపై సదస్సులో వివరించిన అనంతరం ఆయన శుక్రవారం భద్రాచలం లో మీడియా తో మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు, కొండరెడ్ల కుటుంబాలకు వారికి కావలసిన అన్ని రకాల సంక్షేమ పథకాలకు సంబంధించిన అన్ని శాఖల అధికారుల సమక్షంలో వివిధ రకాల కార్డులు , గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పూర్తి సమాచారం గ్రామసభలు ఏర్పాటు చేసి వివిధ శాఖల అధికారులతో అవగాహన కల్పించడం జరిగిందని, ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద డిఎంటి శిక్షకులకు , బిఎంటి శిక్షలకు గ్రామాలలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాల రైతులకు పోడు పట్టాలు అందజేయడం జరిగిందని అలాగే ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజనులకు అందించి వారి జీవనోపాధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా విడుదలవుతున్న సంక్షేమ పథకాలు గిరిజనులదరికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం గిరిజన మ్యూజియం నాకు సంబంధించిన మ్యూజియం కాపీ బుక్ ను వీభూనాయర్ మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ కు అందించి, భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంలో ఆదివాసి గిరిజనులకు సంబంధించిన సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు వారి కట్టుబాట్లు గురించి వివరించారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రిన్సిపాల్ సెక్రటరీలు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## రోజులో ఎన్ని గంటలు ఏసీ ఆన్ లో ఉండాలో తెలుసా!.. ఎక్కువ సేపు రన్ చేస్తే ఏమవుతుంది?

ఒకప్పుడు ఎవరింట్లో అయినా ఏసీ ఉంటే అదేదో ఒక లగ్జరీ వస్తువులా ఫీల్ అవుతుండేవాళ్లు. అయితే ఇప్పుడు ఏసీ నిత్యావసర వస్తువుగా మారిపోయింది. ఏసీ లేకుంటే కష్టంరా బాబు అని సంపాదనతో తేడా లేకుండా అందరూ భావిస్తున్నారు. ఇక ఎండాకాలంలో అయితే మండిపోయే ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న వేసవిలో ఎయిర్ ఏసీ ఒక వరంలా అనిపిస్తుంది. బయట అగ్నిగుండంలా ఉన్నా, ఏసీ బటన్ నొక్కగానే స్వర్గంలోకి అడుగుపెట్టిన అనుభూతి కలుగుతుంది. అయితే ఏసీకి అలవాటు పడి చాలామంది పగలూ రాత్రీ తేడా లేకుండా గంటల తరబడి ఏసీలోనే గడిపేస్తుంటారు. అయితే కంటిన్యూగా ఏసీ రన్ చేయడం వల్ల మన ఆరోగ్యానికి, జేబుకు తెలియకుండానే పెద్ద చిల్లు పడుతుందని మీకు తెలుసా? ఏసీని అతిగా వాడటం వల్ల కలిగే నష్టాలు అనేకం. మరి ఏసీని ఎంతసేపు వాడాలి? ఎలా వాడాలి? నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ చూడండి.

అతి వాడకం..అనారోగ్యాలకు ఆహ్వానం ఆరోగ్య నిపుణుల ప్రకారం రోజుకు 6 నుండి 8 గంటలు ఏసీ వాడటం సురక్షితం. అంతకుమించి ఎక్కువసేపు ఏసీ రూమ్ లో ఉండటం వల్ల మన శరీరం తన సహజ ఉష్ణోగ్రతను నియంత్రించే శక్తిని కోల్పోతుంది. ఏసీ.. గదిలోని తేమను పూర్తిగా పీల్చేస్తుంది, దీనివల్ల గాలి పొడిగా మారుతుంది. ఈ పొడి గాలి మన చర్మాన్ని నిర్జీవంగా మార్చడమే కాకుండా కళ్ళు పొడిబారడం, ముక్కు, గొంతులో చికాకు, పొడి దగ్గు వంటి సమస్యలను సృష్టిస్తుంది. ముఖ్యంగా ఆస్తమా సైనస్ వంటి శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి ఇది మరింత ప్రమాదకరం. జేబుకు చిల్లు, పర్యావరణానికి ముప్పు ఏసీని గంటల తరబడి రన్ చేయడం వల్ల కరెంట్ బిల్లు మోత మోగిపోతుంది. కరెంటు బిల్లు రూపంలో మన జేబుకు పెద్ద చిల్లు పెడుతుంది. అంతేకాకుండా అధిక విద్యుత్ ఉత్పత్తి కోసం శిలాజ ఇంధనాలను ఎక్కువగా వాడాల్సి వస్తుంది. దీనివల్ల కర్బన ఉద్గారాలు పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుంది. అంటే మన సౌకర్యం కోసం పర్యావరణాన్ని పణంగా పెడుతున్నామన్నట్లే. ఇలా వాడితే రెట్టింపు ప్రయోజనాలు పట్టపగలు, అత్యంత వేడిగా ఉండే సమయంలో 6-8 గంటలు మాత్రమే ఏసీని ఉపయోగించండి. రాత్రిపూట నిద్రపోయే ముందు 2-3 గంటల పాటు టైమర్ సెట్ చేసుకోండి. గది చల్లబడిన తర్వాత ఏసీ దానంతట అదే ఆగిపోతుంది, కానీ చల్లదనం చాలాసేపు నిలిచి ఉంటుంది. ఏసీ ఆన్ లో ఉన్నప్పుడు గది తలుపులు, కిటికీలు సరిగ్గా మూసి ఉన్నాయో లేదో చూసుకోండి. దీనివల్ల చల్లదనం బయటకు పోకుండా విద్యుత్ ఆదా అవుతుంది. ఏసీ వాడేటప్పుడు చర్మానికి మంచి మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోకూడదు.

## బరువు తగ్గాలన్నా ఆరోగ్యంగా ఉండాలన్నా బీట్ రూట్ చపాతీ బెస్ట్..ఎలా చేసుకోవాలంటే

**ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయల్లో బీట్ రూట్ ఎప్పుడూ టాప్ ప్లేస్ లో ఉంటుంది. ఈ బీట్ రూట్ తో అనేక రకాల వంటకాలను తయారుచేసుకోవచ్చు. అయితే బీట్ రూట్ తో చపాతీ కూడా చేసుకోవచ్చని మీకు తెలుసా? రెగ్యులర్ గా తినే చపాతీలు బోర్ అనిపిస్తే ఓసారి ఈ బీట్ రూట్ చపాతీ ట్రై చేయండి. ఇది రుచిగా ఉండటమే కాకుండా పోషకాలతో నిండి ఉంటుంది, ముఖ్యంగా పిల్లలు, బీట్ రూట్ తినడానికి ఇష్టపడని వారికి ఇది ఒక గొప్ప మార్గం. బీట్ రూట్ చపాతీని మీ ఇంట్లోనే చాలా ఈజీగా ఎలా తయారుచేసుకోవచ్చో ఇక్కడ చూడండి.**

బీట్ రూట్ చపాతీ తయారీకి కావాల్సిన పదార్థాలు -బీట్ రూట్ -అల్లం -ఆయిల్ -గోధుమ పిండి -పచ్చిమిర్చి .

బీట్ రూట్ చపాతీ తయారీ విధానం -ముందుగా ఒక బీట్ రూట్ తీసుకొని దానిపైన తొక్క తీసేసి చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. -తర్వాత ఈ ముక్కలను మిక్సీ గిన్నెలో వేసి ఇందులోనే 4 చిన్న అల్లం ముక్కలు, 4 పచ్చిమిరపకాయ ముక్కలు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి.



-తర్వాత ఓ పెద్ద గిన్నె తీసుకొని అందులో 2 కప్పుల గోధుమ పిండి, కొద్దిగా ఉప్పు, 2 స్పూన్ల ఆయిల్,గ్రైండ్ చేసిన బీట్ రూట్ పేస్ట్ వేసి అన్నీ బాగా కలిసేలా కలుపుకోండి. నీళ్లు పోసుకోకూడదు. -మెత్తగా కలిపిన పిండిమీద మూతపెట్టి పావుగంట సేపు పక్కన పెట్టుకోండి. -తర్వాత పిండిని కొంచెం తీసుకొని దాని పొడి పిండిలో డిప్ చేసి తీసి దాన్ని చపాతీ కర్రతో రౌండ్ గా వత్తుకోవాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి వేడి చేశాక దానిమీద వత్తుకున్న చపాతీని వేసి రెండు వైపులా బాగా కాల్చుకోవాలి. చపాతీ మీద కొంచెం ఆయిల్ వేసి కూడా కాల్చుకోవచ్చు. అంతే బీట్ రూట్ చపాతీ రెడీ. ప్రయోజనాలు బీట్ రూట్ లో సహజ చక్కెరలు, నైట్రేట్లు ఉంటాయి..ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. ఎక్కువ శారీరక శ్రమ చేసే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. బీట్ రూట్ లో కేలరీలు తక్కువగా ఉంటాయి.. ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది తద్వారా అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఇది బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి బెస్ట్ ఆప్షన్. ఇది కాలేయంలో పేరుకుపోయిన విష పదార్థాలను తొలగించి, కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రొమ్ము క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో బీట్ రూట్ సహాయపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

తెలుగు వంటలు

## మైదా వద్దు.. రాగి ముద్దు.. ఆరోగ్యకరమైన కజ్జికాయల రుచి చూశారా..ఎలా చేసుకోవాలంటే



కజ్జికాయలు మన తెలుగు రాష్ట్రాల్లో ఒక సాంప్రదాయక, ప్రియమైన తీపి వంటకం. సాధారణంగా మైదా పిండితో చేసే కజ్జికాయలు టేస్ట్ పరంగా అద్భుతంగా ఉన్నప్పటికీ వాటిలో పోషక విలువలు తక్కువగా ఉంటాయి. అయితే మైదాకు బదులుగా రాగి పిండిని ఉపయోగించి రాగి కజ్జికాయలు తయారు చేసుకోవచ్చు. రాగి పిండితో చేసే కజ్జికాయలు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉంటాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారికి ఇది ఒక అద్భుతమైన ఎంపిక. రాగి కజ్జికాయలు మీ ఇంట్లోనే ఎలా తయారు చేయాలో, వాటి ప్రయోజనాలు ఏంటో ఇక్కడ చూడండి.

రాగి కజ్జికాయలు తయారీకి కావాల్సిన పదార్థాలు -పల్లీలు -నువ్వులు -రాగిపిండి -జీడిపప్పు -నెయ్యి -బెల్లం -కొబ్బరి తురుము -శెనగపప్పు -గసగసాలు -ఉప్పు

రాగి కజ్జికాయలు తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి అందులో అరకప్పు నువ్వులు వేయించి పక్కనపెట్టుకోండి. -తర్వాత పాన్ లోనే అరకప్పు పల్లీలు వేసి నూనె లేకుండానే వేయించాలి. వేయించిన పల్లీలను పొట్టు తీసేసి పక్కనపెట్టుకొని చల్లారనివ్వాలి. -తర్వాత మిక్సీ గిన్నెలో వేయించిన నువ్వులు, వేయించిన పల్లీలు, అరకప్పు వేపుడు శెనగపప్పు వేసి కొంచెం బరకగా గ్రైండ్ చేసుకోవాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని వేసి ఇందులోనే 1 కప్పు పచ్చి కొబ్బరి తురుము,2 కప్పుల బెల్లం తురుము వేసి తక్కువ మంట మీద 5 నిమిషాలు ఉడికించుకోవాలి.

## మటన్ కంటే రుచిగా..మసాలా మీల్ మేకర్ కర్రీ..ఎలా చేసుకోవాలంటే



మీల్ మేకర్.. సోయా చంక్స్ లేదా సోయా వడియాలు అని పిలువబడే ఈ ఆహార పదార్థం ఇటు శాఖాహారులకు,అటు మాంసాహారులకు ఒక గొప్ప పోషకాహారం. మీల్ మేకర్ తో చేసే మసాలా కర్రీ ఒక రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకం. ఇది ప్రోటీన్, పీచు పదార్థం, అనేక ముఖ్యమైన ఖనిజాలు, విటమిన్ల గొప్ప మూలం. ఇది అన్నం, రోటీ లేదా చపాతీతో కలిపి తింటే చాలా బాగుంటుంది. దీనిని తయారు చేయడం కూడా చాలా సులభం. మీ ఆహారంలో మీల్ మేకర్ ను భాగంగా చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. మటన్ ని మించిన టేస్ట్ ఉండే మీల్ మేకర్ కర్రీ తయారుచేయడానికి కావలసిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

కావలసిన పదార్థాలు -మీల్ మేకర్: 1 కప్పు -ఉల్లిపాయలు: 2 -టమాటాలు: 2 -అల్లం వెల్లుల్లి పేస్ట్: 1 టేబుల్ స్పూన్ -పచ్చిమిర్చి: 2-3 -నూనె: 2-3 టేబుల్ స్పూన్లు -జీలకర్ర: 1 టీ స్పూన్ -ఆవాలు: 1/2 టీ స్పూన్ -పసుపు: 1/4 టీ స్పూన్ -కారం: 1-2 టీ స్పూన్లు -ధనియాల పొడి: 1 టీ స్పూన్ -జీలకర్ర పొడి: 1/2 టీ స్పూన్ -గరం మసాలా: 1/2 టీ స్పూన్ -కసూరి మేతి: 1/2 టీ స్పూన్ -కొత్తిమీర: గార్నిష్ కోసం -ఉప్పు: రుచికి తగినంత -నీరు: అవసరమైన మేరకు

తయారీ విధానం -ముందుగా ఒక గిన్నెలో వేడి నీరు పోసి మీల్ మేకర్ ను వేయండి. వాటిని సుమారు 10-15 నిమిషాలు నాననివ్వండి. మీల్ మేకర్ మెత్తగా అయ్యాక వాటిని చేతులతో పిండి అదనపు నీటిని తీసివేయండి. -తర్వాత ఒక మందపాటి అడుగు కలిగిన కడాయిలో నూనె వేసి వేడి చేయండి. నూనె వేడయ్యాక జీలకర్ర, ఆవాలు వేసి అవి చిటపటలాడిన తర్వాత పచ్చిమిర్చి వేసి కొద్దిగా వేయించండి. -ఇప్పుడు సన్నగా తరిగిన ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు బాగా వేయించండి. ఉల్లిపాయలు వేగిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ఒక నిమిషం పాటు పచ్చి వాసన పోయే వరకు వేయించండి. -తర్వాత తరిగిన టమాటాలు లేదా టమాటా ప్యూరీ వేసి నూనె పైకి తేలే వరకు బాగా ఉడికించండి. ఇప్పుడు పసుపు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి బాగా కలపండి. మసాలాలు బాగా వేగిన తర్వాత, నానబెట్టి పిండిన మీల్ మేకర్ చంక్స్‌ను వేసి మసాలా అంతా వాటికి పట్టేలా బాగా కలపండి. ఇప్పుడు మీకు కావలసినంత నీరు పోసి రుచికి తగినంత ఉప్పు వేసి కలపండి. కడాయిని మూత పెట్టి మీడియం మంట మీద 10-15 నిమిషాలు లేదా మీల్ మేకర్‌కు మసాలా బాగా పట్టే వరకు ఉడికించండి. మధ్య మధ్యలో కలుపుతూ ఉండండి. కర్రీ ఉడికిన తర్వాత గరం మసాలా, నలిపిన కసూరి మేతి వేసి బాగా కలపండి. ఒక రెండు నిమిషాలు ఉడికించి స్టవ్ ఆఫ్ చేయండి. చివరగా తరిగిన కొత్తిమీరతో గార్నిష్ చేసి వేడి వేడిగా అన్నం, రోటీ లేదా చపాతీతో తింటే కేక అంతే.

# సినిమా న్యూస్

# ఆడవాళ్లు రిస్క్ తీసుకోవాల్సిందే!



కెరీర్ గురించి మాట్లాడిన ప్రతీ సారీ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అందరిలోనూ ఆసక్తిని కలిగిస్తూ ఉంటారు. సినీ ఇండస్ట్రీలో 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సమంత తాజాగా ఓ వీడియోను షేర్ చేస్తూ ఆ వీడియోలో పలు ఇంట్రెస్టింగ్ విషయాల గురించి ప్రస్తావించారు. సమంత తన కెరీర్లో ఎన్నో సక్సెస్‌లు, ఫెయిల్యూర్లు, కష్టాలు, సవాళ్లు ఎదుర్కొని స్ట్రాంగ్ గా నిలిచారు. అయితే తాజాగా సమంత షేర్ చేసిన వీడియోలో తన కెరీర్లో కొత్త ఛాప్టర్ మొదలైందని, ఆ జర్నీ ద్వారా ఇతరులకు స్ఫూర్తిని ఇవ్వాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. స్టార్‌డమ్ అనేది పర్మినెంట్ కాదని, నటీనటుల లైఫ్ లో నేమ్, ఫేమ్ కొంత కాలం మాత్రమే ఉంటాయని, ఒకానొక దశలో ఆడియన్స్ కొత్త మొఖాలను స్వాగతిస్తూ, కొత్త తరహా కథలపై ఇంట్రెస్ట్ చూపిస్తారన్నారు. ఆ టైమ్ ను గుర్తించి, తమను తామెలా మార్చుకుని, తమ ఎఫెక్ట్ ను సమాజంపై ఎలా చూపిస్తారనేదే అసలైన సక్సెస్ అని సమంత చెప్పారు. ఇండస్ట్రీలో హీరోయిన్ల జర్నీ ఎక్కువ కాలం ఉండదని, అవకాశాలు కూడా చాలా తక్కువగానే వస్తాయని చెప్పిన మాట ఆమె సొంత అనుభవంతో చెప్పినదే. అయినప్పటికీ, తాను అందుకున్న సక్సెస్‌లు ఎంతోమంది ఆదర్శంగా నిలుస్తాయని సమంత చెప్పారు. స్టార్ గా ఉన్నప్పుడు కొందరికి స్ఫూర్తిగా ఉండటం, కనీసం ఒకరికి అయినా మార్గదర్శకురాలిగా ఉండగలగడం నిజమైన సంతృప్తినిస్తుందని సమంత పేర్కొన్నారు. ప్రతీ మహిళా ధైర్యంగా ముందుకు అడుగు వేయాలని, ఏ విషయంలోనైనా ఎలాంటి భయం లేకుండా రిస్క్ తీసుకునే మహిళలే సక్సెస్ అవుతారని తాను కచ్చితంగా చెప్పగలనని అంటున్నారు సమంత. దూరదృష్టి, కెరీర్ పై ప్లానింగ్ ఉన్న ప్రతీ మహిళా బయటకు వచ్చి తన ఆలోచనలను షేర్ చేసుకోవాలని, ప్రస్తుత ప్రపంచం వారి లీడర్‌షిప్‌నే కోరుకుంటుందని సమంత చెప్పారు. ఓ వైపు సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూనే మరోవైపు ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరిట సొంత బ్యానర్ ను స్థాపించిన సమంత, మొదటి సినిమాగా శుభం ను నిర్మించి మంచి హిట్ ను అందుకున్నారు.

# మిరాయ్ మేకర్స్ డెసిషన్ కరెక్టే!



చాలా సినిమాలకు సాంగ్స్‌తోనే హైప్ వస్తుందని అంటుం టారు. అదే నిజం కూడా. ఆడియన్స్ ను థియేటర్లకు రప్పించే సాధనాలు సాంగ్సే. మూవీపై అంచనాలు పెరగడానికి, ఒక్కో సారి తగ్గడానికి కూడా అవి కారణమవుతూ ఉంటాయి. అందుకే సాంగ్స్ షూటింగ్‌కే కాకుండా వాటి మేకింగ్ వీడియోల కోసం కూడా నిర్మాతలు భారీగా ఖర్చు పెడుతూ వస్తున్నారు. అయితే ఎంత ఖర్చు పెట్టి తీసిన పాటైనా సరే సినిమాకు అడ్డుగా ఉంటే దాన్ని నిర్మొహమాటంగా ఎడిటిం గ్‌లో లేపేస్తున్నారు. కథకు అడ్డొస్తుందనో, అనవసరంగా సాంగ్ ను ఇరికించినట్టు అవుతుందనో లేదా రన్ టైమ్ ఎక్కువ అవుతుందనో, మొత్తానికి ఏదొక కారణంతో కొన్ని సినిమాల్లో నుంచి మంచి సాంగ్స్ ను తీసేస్తున్నారు. అలా ఇప్పటికే చాలా హిట్ సాంగ్స్ సినిమాలో స్పేస్‌కు నోచుకోలేదు. మొన్నా మధ్య ఎన్టీఆర్ నుంచి వచ్చిన దేవరలో దావూది పాటను అలానే లేపేశారు. గేమ్ ఛేంజర్‌లో కొన్ని కోట్లు పెట్టిన తీసిన సాంగ్ ను కూడా ఎడిటింగ్‌లో డిలీట్ చేశారు. రీసెంట్‌గా విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన కింగ్‌డమ్ సినిమాలో హీరోహీరోయిన్ల మధ్య వచ్చే డ్యూయెట్‌ను కూడా అలానే తీసేశారు. ఇప్పుడలానే మరో హిట్ సాంగ్‌కు మేకర్స్ సినిమాలో చోటివ్వలేదు. హిట్ సాంగ్‌కు చోటు లేదు అదే తేజ సజ్జా హీరోగా వచ్చిన తాజా సినిమా మిరాయ్‌లోని వైబ్ ఉంది సాంగ్. ఈ పాట రిలీజైనప్పుడు అందులో తేజ– రితిక మధ్య కెమిస్ట్రీ, ఆ స్టెప్పులు, ట్యూన్ అన్నింటికీ ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కానీ ఇప్పుడు ఆ సాంగ్ ను సినిమాలో ఉంచలేదు.

# 'కొంతకాలంపాటు దూరం'.. అనుష్క సంచలన నిర్ణయం!



స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి రీసెంట్‌గా ఘాటీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. భారీ అంచ నాల మధ్య రిలీజ్ అయిన ఆ సినిమాతో సూపర్ హిట్ అందు కుంటారని అంతా ఆశించగా.. అనుకున్నట్లు జరగలేదు. తొలి రోజు పర్వలేదనిపించినా ఆ తర్వాత భారీ నష్టాలను మిగి ల్చింది. దీంతో అనుష్క ఫ్యాన్స్ ఒక్కసారిగా నిరాశపడ్డారు. ఆ నేపథ్యంలో ఇప్పుడు అనుష్క పెట్టిన సోషల్ మీడియా పోస్ట్ వైరల్‌గా మారింది. నీలి వెలుగును దీపకాంతిగా మార్చు కుంటూ సరైన జీవితాన్ని గుర్తు చేసుకునేందుకు సిద్దంగా ఉన్నానని అనుష్క రాసుకొచ్చారు. ప్రపంచంతో మళ్లీ కలిసేం దుకు కొంతకాలం సోషల్ మీడియా నుంచి దూరంగా ఉం డబోతున్నానని తెలిపారు. స్క్రోలింగ్‌ను పక్కన పెట్టి ప్రపం చంతో కనెక్ట్ అవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. కానీ, త్వరలోనే మరిన్ని కథలతో వస్తానని పేర్కొన్నారు. మరింత ప్రేమతో మీ ముందుకు వస్తానని హామీ ఇచ్చారు. ఎప్పుడూ చిరునవ్వుతో ఉండండని తెలిపారు. ప్రేమతో మీ అనుష్క శెట్టి అంటూ నోట్ షేర్ చేశారు. ఇప్పుడు ఆమె పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారగా.. నెటిజన్లు రెస్పాండ్ అవుతున్నారు. సడన్‌గా ఈ నిర్ణయం ఎందుకోనని డిస్కస్ చేసుకుంటున్నారు. ఏం జరిగింది మేడమ్ అని క్వశ్చన్ చేస్తున్నారు. అయితే కొన్నా ళ్లుగా అనుష్క బయట ఎక్కడ కనపడడం లేదు. సినిమా ప్రమోషన్లకు కూడా దూరంగా ఉంటున్నారు. ఇటీవల విడుదలైన ఘాటీ ప్రమోషన్లలో పెద్దగా సందడి చేయలేదు. ఏ ఈవెంట్‌లో కూడా పాల్గొనలేదు. ఫ్యాన్ మీట్స్, ఈవెంట్స్, మీడియా ఇంటరాక్షన్స్‌కు దూరంగా ఉన్నారు. కేవలం ఫోన్లలో ఇంటర్వ్యూస్ మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు. ఇక అనుష్క సినిమాల విషయానికొస్తే.. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీతో రెండేళ్ల క్రితం ప్రేక్షకుల ముందుకు వచ్చారు. పి. మహేష్ బాబు దర్శకత్వం వహించిన ఆ సినిమాతో మంచి హిట్ అందుకుంటున్నారు. బాహుబలి తర్వాత ఆచితూచి స్క్రిప్టులు ఎంచుకుంటున్న అమ్మడు.. ఆ మూవీతో మంచి విజయం సాధించారు. తన యాక్టింగ్‌తో కూడా అందరినీ మెప్పించారు. ఇప్పుడు లాంగ్ గ్యాప్ తర్వాత ఘాటీతో థియేట ర్స్‌లో సందడి చేస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఆ సినిమాలో పవర్ ఫుల్ రోల్ లో కనిపించారు. తన యాక్టింగ్‌తో విమర్శకుల ప్రశంసలు కూడా అందుకు న్నారు. కానీ హిట్ ను సొంతం చేసుకోలేకపోయారు. ఇప్పుడు ఓ మలయాళం సినిమాలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఆ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.

# లింటన్ దాస్ అర్ధసెంచరీ

## - హాంకాంగ్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలుపు




అబుదాబి : ఆసియాకప్ క్రికెట్ టోర్నీలో పసికూన హాంకాంగ్‌పై బంగ్లాదేశ్ జట్టు సునాయాసంగా విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన హాంకాంగ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 143పరుగులు చేయగా.. అనంతరం బంగ్లా జట్టు 17.4ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 144పరుగులు చేసి గెలిచింది. బంగ్లాదేశ్ జట్టులో లింటన్ దాస్(59) అర్ధసెంచరీకి తోడు తౌహిద్ హృదరు(35నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. ఓపెనర్లు హెుసైన్(19), తమీమ్(14) నిరాశపరిచినా.. లింటన్ దాస్, తౌహిద్ మ్యాచ్‌ను ముగించారు. హాంకాంగ్ బౌలర్లు అతీక్ ఇక్బాల్‌కు రెండు, ఆయుస్ శుక్లాకు ఒక వికెట్ దక్కాయి. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన హాంకాంగ్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ జీషన్(30) రాణించినా.. అన్షుమాన్(4), బాబర్(14) నిరాశపరిచారు. దీంతో హాంకాంగ్ 30పరుగులకే 2వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో నిజకత్(42), యాసిమ్(28) హాంకాంగ్ జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ 3వ వికెట్‌కు 41పరుగులు జోడించారు. వీరిద్దరి నిష్క్రమణ ర్వాత లోయర్ ఆర్డర్ బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో హాంకాంగ్ జట్టు 20 ఓవర్లు ముగిసేసరికి 7వికెట్ల నష్టానికి 143పరుగులే చేసింది. బంగ్లాదేశ్ బౌలర్లు తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్, రిషాద్ హెుసైన్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. గ్రూప్–బిలో భాగంగా తొలి లీగ్ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ చేతిలో 94పరుగులకే కుప్పకూలిన హాంకాంగ్.. రెండో లీగ్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై గౌరవప్రద స్కోర్‌తో ఆకట్టుకుంది. ఈ ఓటమితో హాంకాంగ్ జట్టు గ్రూప్ దశలోనే నిష్క్రమించగా.. నామమాత్రపు మూడో, చివరి లీగ్ మ్యాచ్‌లో 15న శ్రీలంకతో తలపడనుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ లింటన్ దాస్‌కు దక్కింది. నేడు పాకిస్తాన్, ఒమన్ జట్ల మధ్య గ్రూప్–ఎ లీగ్ మ్యాచ్ జరగనుంది.

# భారత హాకీజట్టుకు నిరాశ

## - చైనా చేతిలో ఓటమి - ఫైనల్ ఆశలు సజీవం



హాంగ్జౌ(చైనా): ఆసియాకప్ మహిళల హాకీలో భారతజట్టుకు సూపర్–4 రెండో లీగ్ మ్యాచ్‌లో నిరాశ తప్పలేదు. ఆతిథ్య చైనాతో గురువారం జరిగిన సూపర్–4లో భారతజట్టు 1–4గోల్స్ తేడాతో ఓటమిపాలైంది. తొలి మ్యాచ్‌లో కొరియాపై గెలిచిన భారతజట్టు శనివారం జరిగే చివరి సూపర్–4 మ్యాచ్‌లో జపాన్‌పై గెలిస్తే ఫైనల్‌బెర్త్ దక్కనుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో భాగంగా మ్యాచ్ ప్రారంభమైన 4వ ని.లోనే చైనా తరఫున జో మిరాంగ్ గోల్ కొట్టి చైనాను 1–0 ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత రెండో క్వార్టర్‌లో ఇరుజట్లు గోల్ చేయకున్నా.. మూడో క్వార్టర్ ప్రారంభంలో 31వ ని.లో చెన్ యంగ్ గోల్ చేయడంలో చైనా 2–0 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో భారత్ తరఫున ముంతాజ్ ఖాన్(38వ ని.లో)లో గోల్ చేయడంతో చైనా ఆధిక్యత 1–2కు తగ్గింది. నాల్గో క్వార్టర్‌లో భారత క్రీడాకారిణులు పోరాడినా.. ప్రయోజనం లేకపోయింది. ఆ దశలో జూ(56వ ని.లో) మరో గోల్ చేయడం, జిన్హు(47వ ని.లో) గోల్ చేయడంతో చైనా 1–4గోల్స్‌తో విజయఢంకా మోగించింది. కొరియా–జపాన్ జట్ల మధ్య జరిగిన మరో సూపర్–4 మ్యాచ్ 2–2గోల్స్‌తో డ్రా అయ్యింది. దీంతో శనివారం జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు జపాన్‌తో, చైనా జట్టు కొరియాతో తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో కొరియా జట్టు చైనాను ఓడిస్తేనే సమీకరణలు మారనున్నాయి. భారతజట్టు జపాన్‌ను ఓడిస్తే ఫైనల్ బెర్త్ ఖాయం.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com